www.aksharadarbar.com
శుక్రవారం 01, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :29 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

03

జంక్షన్ లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు రెడీ చేయండి..

- కలెక్టర్, బల్దియా ఇన్చార్జి కమిషనర్ ప్రావీణ్య
- బల్దియా, కుడా ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం

మేడిగడ్డను కూల్చేందుకు కుట్ర

మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శిస్తున్న మాజీ కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు

3

మేడిగడ్డను కూల్చాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని, ప్రాజెక్టులపై దుష్ట రాజకీయాలు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. శుక్రవారం మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లను ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలతో కలిసి సందర్శించారు. ఉదయం హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి గులాబీ శ్రేణులు మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ ల సందర్శనకు బయలు దేరారు. వీరికి హైదరాబాద్ నుంచి మేడిగడ్డకు వెళ్లే వరకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ సమీపంలోని పెంబర్తి వద్ద పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, స్టేషన్ ఘన్ పూర్, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల మీదుగా వీరి యాత్ర కొనసాగగా.. బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి :

- కాంగ్రెస్ ప్రాజెక్టులపై దుష్ట రాజకీయాన్ని చేస్తోంది..
- రిపేర్లు చేస్తే సరిపోయేది.. ఇంత రాద్ధాంతం ఎందుకు..?
- వర్షాకాలంలో ప్రాజెక్టు కొట్టుకుపోవాలని చూస్తుందా..?
- కాంగ్రెస్ చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిపేర్లు మొదలు పెట్టాలి..
- కాంగ్రెస్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు..
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలతో మేడగడ్డ అన్నారం బ్యారేజ్ ల సందర్శన
- కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసేందుకు బీఆర్ఎస్ టూర్..
- గులాబీ శ్రేణులకు అడుగడుగునా ఘన స్వాగతం..
- మేడగడ్డ వద్ద ఉద్రిక్తత..

అమల్లోకి గృహజ్యోతి

- జీరో బిల్లులు జారీచేస్తున్న విద్యుత్ సిబ్బంది
- సాఫ్ట్ వేర్ లో అవసరమైన మార్పులు
- అన్నిసెక్షన్లలోనూ జారీ చేస్తున్న సిబ్బంది
- వరంగల్ లో ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

02

మార్కెట్ కమిటీల పాలకవర్గాలకు కసరత్తు

- ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలను కలుస్తున్న ఆశావహులు
- పార్టీ నేతల పేర్లతో సిద్ధమవుతున్న ప్రతిపాదనలు
- ఇప్పటికే కొన్ని మార్కెట్ కమిటీల చైర్మన్లపై స్పష్టత
- భూపాలపల్లికి కిష్టయ్య, చిట్యాలకు శ్రీదేవి..?

02

ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడంతో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి కసరత్తు మొదలైంది. ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పదవులను ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు పాలకవర్గంలో స్థానం కోసం ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిని కలిసి మార్కెట్ కమిటీలో తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. రాష్ట్రంలో 198 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉండగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఆరు జిల్లాల్లో 18 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ మార్కెట్లన్నింటికీ పాలకవర్గాలు లేవు. దీంతో మార్కెటింగ్ శాఖ అధికారులు పర్సన్ ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా వీటికి పాలకవర్గాలను నియమించే పనిలో ప్రభుత్వం ఉంది. ఈ మార్కెట్లకు పాలకవర్గాల నియామకం కోసం 2018లో రిజర్వేషన్ల ఖరారు జరిగింది. అదే రిజర్వేషన్లు ప్రస్తుతం మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి వర్తింప చేసేందుకు కసరత్తు జరుగుతోంది.

– అక్షర దర్బార్, వరంగల్

బీఆర్ఎస్‌ను వీడిన మరో ఎంపీ!

బీఆర్ఎస్ నుంచి ఒక్కొక్కరుగా పార్టీని వీడు తున్నారు. తాజాగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. బీజేపీ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో ఆ పార్టీలో చేరారు. నగర పరిధిలోని మరో ఎంపీ కూడా చేరతారని బీజేపీ నేతలు చెబుతున్నారు.

అక్షర దర్బార్, హైదరాబాద్

మహబూబాబాద్ ఎస్పీగా సుధీర్ రామ్‌నాథ్..

రాష్ట్రంలో నలుగురు ఐపీఎస్ ల బదిలీ అయ్యారు. మహబూబాబాద్ ఎస్పీగా కే సుధీర్ రామ్ నాథ్ ను నియామకం అయ్యారు. ప్రస్తుత ఎస్పీ సంగ్రామ్ సింగ్ ను డీజీపీ ఆఫీస్ లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. – అక్షర దర్బార్, వరంగల్

మార్కెట్ కమిటీల పాలక వర్గాలకు కసరత్తు..!

- ఎమ్మెల్యేలు, ఇన్చార్జీలను కలుస్తున్న ఆశావాహులు
- పార్టీ నేతల పేర్లతో సిద్ధమవుతున్న ప్రతిపాదనలు
- ఇప్పటికే కొన్ని మార్కెట్ కమిటీల చైర్మన్లపై స్పష్టత
- భూపాలపల్లికి కిష్టయ్య, చిట్యాలకు శ్రీదేవి..?

అక్షర దర్బార్, వరంగల్ : ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడంతో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి కసరత్తు మొదలైంది. ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పదవులను ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు పాలకవర్గంలో స్థానం కోసం ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీని గానీ కలిసి మార్కెట్ కమిటీలో తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. రాష్ట్రంలో 198 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉండగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఆరు జిల్లాల్లో 18 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ మార్కెట్లన్నింటికీ పాలకవర్గాలు లేవు. దీంతో మార్కెటింగ్ శాఖ అధికారులు పర్సన్ ఇన్చార్జీలుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా వీటికి పాలకవర్గాలను నియమించే పనిలో ప్రభుత్వం ఉంది. ఈ మార్కెట్లకు పాలకవర్గాల నియామకం కోసం 2018లో రిజర్వేషన్ల ఖరారు జరిగింది. అదే రిజర్వేషన్లు ప్రస్తుతం మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి వర్తింప చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఒక్కో మార్కెట్ కమిటీ పాలకవర్గం కాలపరిమితి రెండు సంవత్సరాలు. కాల పరిమితి ముగిశాక ప్రభుత్వం అదే పాలకవర్గాన్ని మరో ఆరు నెలలు లేదా ఇంకో ఆరు నెలలు అంటే ఏడాది కొనసాగించే అవకాశం ఉంది. ఈ లెక్కన ప్రతి మార్కెట్ కమిటీ పాలకవర్గం కనిష్టంగా రెండేళ్లు గరిష్టంగా మూడేళ్ల పాటు పనిచేసే అవకాశం ఉంది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసే భర్తీ చేసే ప్రక్రియ చేపట్టింది. దీంతో ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో స్థానం కోసం స్థానం ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు తమ పార్టీ స్థానిక ఎమ్మెల్యే, లేదా నియోజకవర్గ ఇన్చార్జిని కలుస్తున్నారు.

ప్రతిపాదనలు రెడీ..

కొన్ని మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి ప్రతిపాదనలు కూడా సిద్ధమవుతున్నాయి. ప్రతి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో చైర్మన్ సహా 18 మంది సభ్యులు ఉంటారు. వీరిలో చైర్మన్, వైస్ చైర్మన్, పదిమంది డైరెక్టర్లు రైతులు కాగా ఇద్దరు ట్రేడర్లు, సర్పంచు లేదా మున్సిపల్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎక్స్ అఫిషియో మెంబర్స్ గా ఉంటారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించడం, అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఈ నేపథ్యంలో పలువురు నామినేటెడ్ పోస్టులను ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా పార్టీ కోసం కష్టపడిన, ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం పనిచేసిన నేతలు, కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల్లో గుర్తింపు ఇవ్వాలనే ఆలోచనలో ఉంది. దీంతో ఆయా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేదా పార్టీ ఇంచార్జి తమ నియోజకవర్గం పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి పార్టీ నేతల పేర్లతో ప్రతిపాదనలను రెడీ చేస్తున్నారు. ఇప్పటికే సూర్యాపేట, ఆదిలాబాద్ జిల్లా బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరినట్లు తెలియడంతో ఇక్కడ ఆశావాహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఫలితంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ కొన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి ప్రతిపాదనలు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిష్టయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా చిట్యాల మండల కేంద్రంలోని శ్రీదేవి పేరును ప్రతిపాదించేందుకు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ రెండు మార్కెట్ కమిటీల ప్రతిపాదనలు త్వరలోనే ప్రభుత్వానికి వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలోని మరికొన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల నియామకానికి కూడా ప్రతిపాదనలు రెడీ అవుతున్నట్లు తెలిసింది.

రాజయ్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, ఏటూరునాగారం : మండలంలోని రోహీర్ గ్రామానికి చెందిన ఆకుదారి రాజయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, పలువురు నాయకులు బాధితుడిని పరామర్శించి, రూ. ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్, మండల ఉపాధ్యక్షుడు చెన్నూరి బాలరాజు, ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సోదారి రామయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్నె సత్యం, మాజీ సర్పంచ్ చింత సుమలత రమేష్, మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, పోలబోయిన గోపాల్, కొండగొర్ల నర్సింహులు, కొటారి బాణయ్య, గజ్జెల రమేష్, జోడే నర్సయ్య, బేడిక మల్లయ్య, జాడి సత్యనారాయణ, జాడి రమేష్, కావిరి చిన్ని, తాటిపెల్లి మహేష్, బేడిక నరేందర్, సల్లూరి కృష్ణ, ఆకుదారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అమల్లోకి.. 'గృహజ్యోతి'

- జీరో బిల్లులు జారీ చేస్తున్న విద్యుత్ సిబ్బంది
- జీరో బిల్లు కోసం సాఫ్ట్ వేర్‌లో అవసరమైన మార్పులు
- అన్ని సెక్షన్లలోనూ జారీ..
- వరంగల్ లో ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

అక్షర దర్బార్, హనుమకొండ : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీల్లో మరో గ్యారెంటీ శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. గృహజ్యోతి పథకంలో భాగంగా అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకం కింద లబ్ధిదారులకు జీరో విద్యుత్ బిల్లులు జారీ అవుతున్నాయి. జీరో బిల్లింగ్ కోసం సాఫ్ట్ వేర్లో అవసరమైన మార్పులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని సెక్షన్లలోనూ 200 యూనిట్లు లోపు వినియోగించుకునే లబ్ధిదారులకు జీరో బిల్లులు జారీ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ లోని 19వ డివిజన్లో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం సాయంత్రం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు.

ఈ పథకానికి అన్ని అర్హతలు ఉండి కూడా జీరో విద్యుత్ బిల్లు రాకుంటే దగ్గర్లో ఉన్న మున్సిపల్, మండల కార్యాలయాలకు వెళ్లి మరోమారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తెల్ల రేషన్కార్డు, దానికి లింక్ చేసిన ఆధార్కార్డ్, విద్యుత్ కనెక్షన్ నంబరును సమర్పించాలి. కాగా, ఈ పథకానికి ఇప్పటి వరకు 1,09,01,255 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో రేషన్ కార్డులు ఉన్న వారి సంఖ్య 64 లక్షలు మాత్రమే. వీరిలో 34,59,585 మందిని మాత్రమే ప్రభుత్వం అర్హులుగా తేల్చింది.

రూ.900 వరకు ఆదా

హైదరాబాద్ మహానగర పరిధిలో 49.50 లక్షల ఇళ్లకు కరెంట్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 19.85 లక్షల మంది మాత్రమే పథకం కోసం అప్లై చేయగా, మ్యాపింగ్ ప్రక్రియ 11 లక్షల వరకే జరిగింది. కాగా, ఈ నెలలో జారీ అయిన జీరో కరెంట్ బిల్లుల ఆధారంగానే అర్హుల సంఖ్యపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం విద్యుత్ ఛార్జీల ప్రకారం లెక్కిస్తే నెలలో కచ్చితంగా 200 యూనిట్లు వాడుకునే ఇంటికి దాదాపు రూ.900 వరకు ఆదా కానున్నట్లు తెలుస్తోంది.

వరంగల్ నగరంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కొండా సురేఖ

'మేడిగడ్డ'ను కూల్చేందుకు కుట్ర..

- ప్రాజెక్టులపై కాంగ్రెస్ దుష్ట రాజకీయం చేస్తోంది..
- రిపేర్లు చేస్తే సరిపోయేది.. ఇంత రాద్ధాంతం ఎందుకు..?
- వర్షా కాలంలో ప్రాజెక్టు కొట్టుకుపోవాలని చూస్తుందా..?
- కాంగ్రెస్ చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిపేర్లు మొదలు పెట్టాలి..
- కాంగ్రెస్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు..
- బీఆర్ఎస్ తాజా, మాజీ ఎమ్మెల్యేల మేడిగడ్డ, అన్నారం బ్యారేజుల సందర్శన
- కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసేందుకు బీఆర్ఎస్ టూర్..
- గులాబీ శ్రేణులకు అడుగడుగునా ఘన స్వాగతాలు..
- మేడిగడ్డ వద్ద స్వల్ప ఉద్రిక్తత..

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి : మేడిగడ్డను కూల్చాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, ప్రాజెక్టులపై దుష్ట రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన మేడిగడ్డ, అన్నారం బ్యారేజులను బీఆర్ఎస్ తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలతో కలిసి సందర్శించారు. ఉదయం హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి గులాబీ శ్రేణులు మేడిగడ్డ, అన్నారం బ్యారేజుల సందర్శనకు బయలు దేరారు. వీరికి హైదరాబాద్ నుంచి మేడిగడ్డకు వెళ్లే వరకు బీఆర్ఎస్ శ్రేణులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ సమీపంలోని పెంబర్తి వద్ద పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, స్టేషన్ ఘన్ పూర్, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల మీదుగా యాత్ర కొనసాగగా.. బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికే..

రైతులతో ప్రయోజనాలు కాదు, రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని దుష్ట రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి, మళ్లొకసారి కాళేశ్వరం గొప్పతనాన్ని ప్రజలకు వివరించేందుకు మేడిగడ్డ పర్యటన చేపట్టామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల గొంతులెండిపోకుండా, ప్రజలు నీటి కోసం గోస పడకుండా, పంటలు ఎండిపోకుండా చూసుకోవడానికి ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజులు, 15 రిజర్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 1600 కిలో మీటర్ల ప్రవాహ కాల్వలు, 270 కిలో మీటర్ల సొరంగ మార్గం ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం తన బాధ్యత మరిచి వ్యవహరిస్తోందని ఆరోపించారు. మరమ్మతులు చేసి పంటలకు నీరందించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మరోసారి తెలంగాణను ఏడారి చేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ప్రాజెక్టులో చిన్న చిన్న లోపాలుంటే రిపేర్లు చేయడానికి ఏమవుతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పూర్తి బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని రైతులను మరోసారి గోసపెట్టాలని చూస్తోందని ఆరోపించారు. తప్పు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోండి కానీ, మాపై కోపాన్ని రైతులపై చూపించకండని హితవు పలికారు. ఎండిపోతున్న పంటలను పార్టీ నాయకత్వం సందర్శిస్తుందని అన్నారు.

కుట్రలను బట్టబయలు చేస్తాం..

ప్రజాధనంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం దుష్ట ఆలోచనను ప్రజలకు వివరిస్తామన్నారు. వర్షాలు వస్తే ప్రాజెక్టు బ్యారేజులు కొట్టుకుపోవాలని చూస్తోందని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బ్యారేజుకు మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ కపట బుద్ధిని ప్రజలకు తెలిపేందుకే ప్రాజెక్టును సందర్శించామని పేర్కొన్నారు.

మేడిగడ్డ వద్ద ఉద్రిక్తత..

మేడిగడ్డ బ్యారేజీ లోపలికి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలను పోలీసులు అనుమతించారు. కానీ, కార్యకర్తలను వెళ్లకుండా మెయిన్ గేటు క్లోజ్ చేయడంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య మాటామాట పెరిగింది. బ్రిడ్జి పైకి అనుమతించాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు పట్టుబట్టి ఆందోళనకు దిగారు. దీంతో గేటును తోసుకొని మేడిగడ్డ బ్యారేజీపైకి వెళ్లిన కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాట జరిగి ఇరువురికీ స్వల్ప గాయాలయ్యాయి. తొక్కిసలాటలో మహిళా కార్యకర్తలకు గాయాలయ్యాయి.

మేడిగడ్డ, అన్నారం బ్యారేజుల సందర్శన..

శుక్రవారం బీఆర్ఎస్ బృందం కేటీఆర్ ఆధ్వర్యంలో మేడిగడ్డ, అన్నారం బ్యారేజులను సందర్శించింది. కేటీఆర్ బృందం హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సుల్లో బయలు దేరి వెళ్లారు. వీరి పర్యటనకు బీఆర్ఎస్ శ్రేణులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మొత్తానికి పర్యటన విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

ఆత్మకూరు కార్యకర్తలకు కేటీఆర్ పరామర్శ..

ఇటీవల అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరలో బీఆర్ఎస్ కార్యకర్తలు జై తెలంగాణ నినాదాలు చేశారు. దీంతో కార్యకర్తలను ఇంటి నుంచి తీసుకెళ్లి విచక్షణరహితంగా కొట్టారు. దీంతో వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే, ఆ కార్యకర్తలను శుక్రవారం కేటీఆర్ పరామర్శించారు. అక్కడి నుంచి సీపీతో ఫోన్ లో మాట్లాడి ఏం జరిగిందనే విషయంపై ఆరా తీశారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడి వారిలో భరోసా నింపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ వేధింపులు, దాడులు, కేసులకు తలొగ్గేది లేదని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీసులు వేధించినా, కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసినా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన లీగల్ టీమ్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

జంక్షన్లు, పార్కుల అభివృద్ధికి

ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- కలెక్టర్, బల్దియా ఇంచార్జీ కమిషనర్ పి.ప్రావీణ్య
- బల్దియా, కూడా అధికారులతో సమావేశం

అక్షర దర్బార్, వరంగల్ : నగరంలో జంక్షన్లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జీ కమిషనర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బల్దియా, కుడా ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జీహెచ్ఎంసి డీసీఎఫ్ కృష్ణతో కలిసి పాల్గొని తగు సూచనలు చేశారు. నగరంలో 9 జంక్షన్లు, 2 పార్కుల పునరుద్ధరణతో పాటు నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అన్నారు. ప్రస్తుతం హన్మకొండ బాలసముద్రంలోని గల పార్కును అభివృద్ధి చేసి చిల్డ్రన్స్ పార్కుగా తీర్చిదిద్దడంతో పాటు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో సందర్శకులకు ఆహ్లాద వాతావరణం కల్పించుటకు గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో రోడ్డుకు ఇరువైపులా, సెంట్రల్ మిడియన్లలో మొక్కలు నాటడంతో పాటు

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్చార్జీ కమిషనర్ ప్రావీణ్య

జంక్షన్లలో థీమ్ బేస్ నిర్మాణాలను ఏర్పాటు చేసి నగర సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో కుడా సీపీవో అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, హెచ్వో రమేష్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, కుడా ఈఈ భీమ్ రావు, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి

అక్షర దర్బార్, హనుమకొండ : పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజా పాలనలో స్వీకరించిన మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకాల దరఖాస్తుల వివరాలను సరి చేసేందుకు ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎస్పీలతో ఇంటర్, పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై, ప్రజా పాలన సేవ కేంద్రాల ఏర్పాటుపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి గ్యాస్ కనెక్షన్ నంబరు, విద్యుత్ వినియోగదారు నెంబరు ఇవ్వనట్లయితే ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేయనున్న ప్రజా పాలన సేవా కేంద్రాల్లో సరి చేయాలన్నారు. అందుకు సంబంధించిన

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అధికారులు

అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేటులోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, ఇంచార్జీ డీఆర్వో సదానందం, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై, రవాణా శాఖ ఎంవీఐ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

కేటీఆర్‌ది మేడిగడ్డ పర్యటన కాదు..

పాప ప్రక్షాళన యాత్ర..

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : బీఆర్ఎస్ నాయకులది మేడిగడ్డ పర్యటన కాదు.. కేసీఆర్ పాప ప్రక్షాళన యాత్ర అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలో ఆయన మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ మేడిగడ్డ యాత్ర టీఆర్ఎస్ పాప ప్రక్షాళన యాత్రగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. దేశంలో నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకే ప్రజా సంకల్పయాత్ర చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ 17 స్థానాలను గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేత డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, యాత్ర ప్రముఖ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, సత్యనారాయణ రావు, దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, కార్యదర్శి ఎర్రం రామన్న, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న రాణా ప్రతాప్ రెడ్డి

నూతన వధూవరులకు
రాణా ప్రతాప్ రెడ్డి ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండలం కొండాయిలపల్లె గ్రామానికి చెందిన పెంతల కవిత–చంద్రారెడ్డి దంపతుల కుమారుడు విష్ణు–కీర్తన వివాహ వేడుక శుక్రవారం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ నర్సంపేట నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను బహూకరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తడుక వినయ్, సుధగాని ప్రమోద్, విఘ్నేష్, కడియాల విజయ్, ఆవునూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ కు ఘన స్వాగతం

పరకాల, అక్షర దర్బార్ : బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ మేడిగడ్డ సందర్శనకు వెళ్తున్న నేపథ్యంలో ఆయనకు పార్టీ పరకాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే ఇటీవల పోలీస్ దాడికి గురైన బాధితులను కేటీఆర్ పరామర్శించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అని భరోసా ఇచ్చారు. వరంగల్ సీపీతో ఫోన్లో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు. ఆయన వెంట పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న కేటీఆర్

పరకాలలో బీఆర్ఎస్ కు
షాక్..

- కేటీఆర్ పర్యటన రోజే కారు దిగిన గులాబీ నాయకులు
- కాంగ్రెస్ లో చేరిన ముఖ్య నేతలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు, పట్టణ, మండల నాయకులు, కో ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకులు కారు దిగి ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మేడిగడ్డ పర్యటన రోజే పరకాల నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆధ్వర్యంలో సుమారు 150 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ముఖ్య అనుచరులుగా పేరున్న వారంతా నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో హస్తానికి మరింత బలం చేకూరింది. త్వరలోనే పరకాల పట్టణ కౌన్సిలర్లు కూడా బీఆర్ఎస్ కు గుడ్ బై చెబుతారని జోరుగా చర్చ జరుగుతోంది.

కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న ఎమ్మెల్యే నాయిని

బాధిత కుటుంబానికి
ఎమ్మెల్యే ఆర్థిక సాయం

అక్షర దర్బార్, హనుమకొండ : కాజీపేటలోని 47వ డివిజన్ బోడగుట్టకు చెందిన సింగారపు ఫలణికుమార్ ఇటీవల కరెంటు షాక్ తో మృతి చెందాడు. కాగా, శుక్రవారం బాధిత కుటుంబాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ నుంచి బాధిత కుటుంబానికి రూ. 4.50 లక్షలు మంజూరు కాగా, ఎమ్మెల్యే చెక్కును మృతుడి తండ్రి సింగారపు శ్రీనివాస్ కు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, కార్పోరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, దొంగల కుమారస్వామి, సిరిల్ లారెన్స్, మేకల ఉపేందర్, చిలువేరు విజయభాస్కర్, బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన
సింగిల్ విండో డైరెక్టర్లు

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్ల పీఏసీఎస్ సింగిల్ విండో డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన బానోతు సర్వీనాయక్, వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, ఇప్ప మొండయ్య ఉన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

'మేడిగడ్డ'కు
మరమ్మతులు చేయండి

మానుకోట కలెక్టర్ కు రైతుల వినతి

అక్షర దర్బార్, మహబూబాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ కు రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది సాగునీటి కొరత ఏర్పడిందని, బావులు బోర్లలో జలాలు అడుగంటాయని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీని వెంటనే మరమ్మతు చేసి పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించాలని వారు కోరారు.

కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు